మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## ప్రజావాణి అర్జీలను వేగంగా పరిష్కరించాలి



ప్రజావాణిలో ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి టౌన్, మార్చి 10 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 51 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్‌లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 38 ఫిర్యాదులు

**ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి**

**అధికారులకు జిల్లా కలెక్టర్ సంతోష్ ఆదేశాలు**



ప్రజల వినతులను పరిశీలన చేస్తున్న కలెక్టర్

**గద్వాల, మార్చి 10 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (38) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ అర్జీలను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ, నర్సింగ రావు, ఆర్డీఓ శ్రీనివాస రావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను పెండింగ్‌లో పెట్టొద్దు

**ప్రజావాణికి 15 ఫిర్యాదులు**



ఫిర్యాదులు స్వీకరిస్తున్న అధికారులు

**నారాయణపేట టౌన్, మార్చి 10 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశమందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 15 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లోకల్ బాడి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవిన్యూ బెన్‌షాలం, ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల ఆర్‌డిఓ రాంచందర్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్




ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 10 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 82 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్, అదనపు కలెక్టర్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లోకల్ బాడి అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు కలెక్టర్ రెవెన్యూ మోహన్ రావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి, ఎంపీ భూమి పూజ చేసిన పనులకు మళ్లీ పూజ ఎలా చేస్తారు

**సినియర్ సిటిజన్ ఫోరం జిల్లా కన్వీనర్ మోహన్‌రావు**

**గద్వాల,మార్చి10 ప్రభాతవార్త :** అమృత్ పథకం ద్వారా గద్వాల ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలని సదుద్దేశంతో గతంలో ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, అమృత్ పథకంకు గద్వాల సమీపాన కృష్ణానది అగ్రహారం నందు పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గద్వాలఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్ రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జి సరితతో పాటు వివిధ కాంగ్రెస్‌నాయకులు ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ విషయము వివిధ దినపత్రికల్లో కూడా ప్రచురితమైనది.మళ్లీ ఇదేకార్యక్రమాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అమృత్ పథకం ద్వారా స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అందిస్తున్నామని నిన్న భూమిపూజ చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.గతంలో మంత్రిగా,ఎంపీ భూమి పూజ చేసి ప్రారంభించిన పనులకు మళ్లీ భూమి పూజ చేయడం ఏమిటి ఇది అంతా కూడా ప్రజలను మభ్య పెట్టడం తప్ప వేరేదేమీ కాదు అన్నారు. ఇంకా కొత్త కార్యక్రమాలు ప్రజలకు తీసుకొస్తే బాగుంటుంది కానీ గతంలో జరిగిన పనులకు మళ్లీ ఇప్పుడు భూమిచెయ్యడం విడ్డూరంగా మంత్రిని ఎంపీని అవమానించినట్లుగా అవుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల ప్రజలు అయోమయంలో ఉన్నారు. గద్వాల ప్రజలకు వేరే వసతులు కల్పించుటకు నిధులు తెచ్చి కొత్త కార్యక్రమాలు ప్రారంభిస్తే సంతోషిస్తారని సీనియర్ సిటిజన్ ఫోరం కన్వీనర్ పేర్కొన్నారు.

## సహాయక చర్యలు మరింత వేగవంతం







అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్



**గురుప్రీత్ సింగ్ కుటుంబానికి రూ. 25 లక్షల నష్టపరిహారం**

**బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 10, ప్రభాత వార్త :** ఎస్ఎల్‌బిసి టన్నెల్ సహాయక చర్యలపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంజనీర్ గురుప్రీత్ సింగ్ మరణం పై ప్రగాఢ సంతాపం ప్రకటించారు. డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , సోమవారం ఎస్ఎల్‌బిసి టన్నెల్ ఆఫీసులో డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదివారం జరిగిన సహాయక చర్యలను సమీక్షించి, పంజాబ్ రాష్ట్రానికి చెందిన గురుప్రీత్ సింగ్ మృతదేహాన్ని వెలికి తీసిన సహాయక బృందాలను అభినందించారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన సహాయక చర్యలను మరింత వేగంగా, సమర్థవంతంగా కొనసాగించాలని సూచించారు. సహాయక బృందాలు పూర్తిస్థాయిలో పాల్గొని పనులను వేగంగా ముగించాలని ఆదేశించారు. ఈ దుర్ఘటనలో గురుప్రీత్ సింగ్ మృతి చెందడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, గురుప్రీత్ సింగ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ప్రభుత్వం మృతుని కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం ప్రకటించారని తెలియజేశారు. ఎస్ఎల్‌బిసి సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యల నిర్వహణ కోసం అవసరమైన అన్ని రకాల వనరులను సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. టన్నెల్ ప్రాంతానికి సహాయక బృందాలు సులభంగా చేరుకునేందుకు వాహన సౌకర్యాలను విస్తృతంగా ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. సహాయక చర్యల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది నిరంతరాయంగా పని చేయడానికి అవసరమైన వసతులను అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. సహాయక చర్యల్లో పాల్గొంటున్న అధికారులకు, సిబ్బందికి పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. టన్నెల్ వద్ద సహాయక సిబ్బంది అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. సహాయక చర్యల్లో పాల్గొనే బృందాలు సమన్వయంతో పని చేస్తున్నాయని వివరించారు.

## పేద ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం : ఎమ్మెల్యే యెన్నెం



సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

**మహబూబ్‌నగర్‌బ్యూరో,మార్చి10 ప్రభాతవార్త:** పేదప్రజలకు అండగా ఉంటూ వారి సంక్షేమానికి కట్టుబడి ప్రజాప్రభుత్వం పనిచేస్తుందని మహబూబ్‌నగర్ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని అల్లిపూర్ గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరైన రూ. 20 లక్షల నిర్మించనున్న సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీరందరూ ప్రేమతో నాకు ఓట్లు వేసి గెలిపించారని, అందుకే ఎన్నికల సందర్భంగా మేము మీకు మాట ఇచ్చామని, ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం, 200 యూనిట్లు ఉచిత విద్యుత్, రూ. 500లకే సిలిండర్ అందించడం జరుగుతుందని ఆయన స్పష్టంచేశారు.అలాగే ఈగ్రామంలో 195 మంది ఇందిరమ్మఇండ్ల కోసం అప్లికేషన్స్ పెట్టుకున్నారని వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, సంవత్సరానికి మన నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని రానున్న నాలుగు సంవత్సరాలలో విడతల వారిగా ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ గ్రామంలో ఏకకాలంలో 77 రైతు కుటుంబాలకు రూ.56లక్షలు రుణమాఫీ చేశామని, 96 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సన్న వడ్లు పండించిన రైతులకు రూ.500 బోనస్ ఇచ్చామని ఆయన గుర్తు చేశారు. ఈ గ్రామంలో మొత్తం 141 మందికి పెన్షన్లు వస్తున్నాయని,అందులో 17 మందికి వితంతు పెన్షన్లు,86 మందికి వృద్ధాప్య పెన్షన్లు, 26మంది కల్లుగీత కార్మికులకు సైతం పెన్షన్లు అందిస్తున్నట్లు చెప్పారు. అంతేకాదు ఈ గ్రామంలో ఉన్న మహిళా సంఘాల సభ్యులను సైతం ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు శ్రీనివాస్ యాదవ్, యాదిరెడ్డి, కాశన్న, లక్ష్మి, లక్ష్మయ్య, రామచంద్రయ్య, ఖాదర్, వెంకటేష్, కృష్ణయ్య, ఫనేందర్, చెన్నయ్య, మల్లేష్, వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించాలి

**సాంకేతిక పరిజ్ఞానం అధిక దిగుబడి .. ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి**



స్టాళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**బిజినపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:** పల్లెలో ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా దిగుబడిని పెంచి పర్యావరణానికి మేలు చేయవచ్చు అనిఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు.పాలెం వ్యవసాయ పరిశోధన కేంద్రంలో కిసాన్ మేళాను ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వాతావరణంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందించాలన్నారు. పంట జీవన దశలు, తెగుళ్లు, పురుగుల నివారణ, పోషక లోపాలు తదితర అంశాలను రైతులకు తెలిపితే సకాలంలో అవసర మైన చర్యలు తీసుకునే ఆవకాశం ఉంటుందన్నారు.ఇందుకోసం రైతులను చైతన్యవంతులను చేయాలన్నారు. ఇలాంటి కిసాన్ మేళా కార్యక్రమాలు రైతులకు ఆధునిక సాంకేతికత పరిచయం కల్పించి, వ్యవసాయ రంగంలో నూతన మార్పులు తీసుకురావటానికి ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు. ఏడిఆర్ డా. సి. సుధాకర్ మాట్లాడుతూ పత్తిలో అధిక సాంద్రత సాగు యాజమాన్యం ఎంతో లాభదాయకమని చెప్పారు. సాధారణ పత్తి సాగుకు కిలోవిత్తనం సరిపోతే అధిక సాంద్రత పత్తి సాగుకు 2:30 కిలోల పత్తి విత్తనం అవసరమన్నారు. సాధారణ పత్తి సాగులో ఎనిమిది నుంచి పది క్వింటాళ్లు ఎకరానికి దిగుబడి వస్తే, అధిక సాంద్రత పద్ధతి వల్ల 10 నుంచి 12 క్వింటాళ్లు ఎకరానికి దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు .వివిధ వ్యవసాయ అంశాలపై నమూనాల ప్రదర్శనలు, ఆధునిక వ్యవసాయ యంత్రాల డెమో స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కిసాన్ మేళాలో యాసంగి, వేరుశనగ, వరి మొక్కజొన్న పంటలపై అవగాహన కార్యక్రమాలు, అధిక సాంద్రత పత్తి సాగు పై రైతులు, శాస్త్రవేత్తలతో వివరణాత్మక చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో కెవికె కోఆర్డినేటర్ డా. ప్రభాకర్ రెడ్డి, శాస్త్రవేత్తలు శైల, రామకృష్ణ, రాజశేఖర్, ఆదిశంకర్, సి ప్రభాకర్, ఆర్ఏఆర్ఎస్ శాస్త్రవేత్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి




మాట్లాడుతున్న నారాయణపేట జిల్లా కలెక్టర్, ఎస్పీ

**నారాయణపేట టౌన్, మార్చి 10 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలో లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్‌లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధ్యక్షతన జిల్లా స్థాయి బహుళ సభ్య అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశము నిర్వహించారు. సమావేశంలో గర్భస్థ పూర్వము గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేదం చట్టం 1994 అమలుపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని స్కానింగ్ సెంటర్లపై నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. జిల్లాలో లింగ నిష్పత్తి గురించి అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ యోగేఖిబీ గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా పెడుతూ లింగ నిర్ధారణ తెలిపే కేంద్రాలపై పిసిపిఎన్ డిటి యాక్ట్ 1994 ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిఎస్పి నల్లపు లింగయ్యకు సూచించారు. అలాగే మొదటి, రెండు మాసాలలో జరిగే గర్భస్రావాలపై దృష్టి సారించాలని తెలిపారు. సమావేశంలో జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డా. సౌభాగ్యలక్ష్మి మాట్లాడుతూ పిసిపి ఎన్‌డిటి చట్టం, గర్భస్థ లింగ నిర్ధారణ గురించి వివరించి ప్రస్తుతము అనుమతి ఉన్న ఆసుపత్రుల వివరాలను తెలిపారు. జిల్లాలో కొత్తగా 05 స్కానింగ్ కేంద్రాల అనుమతికై దరఖాస్తు చేసుకోగా వాటిని పరిశీలించి పర్యవేక్షించి అనుమతి ఇవ్వడం జరిగిందని, వాటిలో ఒకటి ప్రభుత్వ, నాలుగు ప్రైవేట్ కేంద్రాలు ఉన్నాయని వివరించారు.

ఈ సమావేశంలో పీవోఎంహెచ్ఎన్ డా. శైలజ మాట్లాడుతూ పిసిపి ఎన్‌డిటి చట్టం గురించి,విధి విధానాలు, వ్యతిరేకించే వారిపై చట్టరీత్యా విధించే శిక్షలు జరిమానాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సఖి కేంద్రం ఏవో క్రాంతిరేఖ, ఎంపీహెచ్ఈఓ గోవిందరాజు, ఇంచార్జీ డెమో శ్రీనివాసులు, వసంత తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా ఆసుపత్రిలో వైద్య సేవలను**

## మరింత మెరుగుపరచాలి

**నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

**నారాయణపేట టౌన్,మార్చి10 ప్రభాతవార్త :** జిల్లా ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.ఈ వేసవికాలం ఎండలు తీవ్రంగా ఉండే అవకాశం ఉందని, వైద్యశాఖ పరంగా సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని ఆమె తెలిపారు. జిల్లా జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్) సమన్వయకర్తగా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.రామ్‌కిషన్ ఇటీవలే బాధ్యతలు చేపట్టడంతో సోమవారం కలెక్టర్ జిల్లాఆసుపత్రిని సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా ఆస్పత్రి సమన్వయకర్త డా. రామ్‌కిషన్, వైద్య నిపుణులు డా. మల్లికార్జున్, డా. మోహన్‌తో జిల్లా ఆస్పత్రిలో వైద్య సేవలు, క్యాడర్ స్ట్రెంత్, బడ్జెట్ తదితర అంశాలపై కలెక్టర్ చర్చించారు. ఇక నుంచి మెడికల్ కళాశాలతో పాటు జిల్లా ఆస్పత్రి పర్యవేక్షణను చూసుకోవాలని ప్రిన్సిపాల్ రామ్‌కిషన్‌కు ఆమె సూచించారు. ఒక జూనియర్ అసిస్టెంట్,ఒకసీనియర్ అసిస్టెంట్ అవసరమని, ఎవరినైనా డిప్యూట్ చేయించాలని డా.రామ్‌కిషన్ ఈ సందర్భంగా కలెక్టర్‌ను కోరారు. జిల్లా ఆసుపత్రి, చిన్న పిల్లల ఆసుపత్రిలో 20 మంది శానిటేషన్ వర్కర్లు పని చేస్తున్నారని, అదనంగా అవసరం అయితే తీసుకోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు. శానిటేషన్ వర్కర్ల కు వేతనం ఎలా చెల్లిస్తారని కలెక్టర్ ప్రశ్నించగా, వారికి థర్డ్‌పార్టీ ఏజెన్సీ ద్వారానే నేరుగా వారి ఖాతాల్లోనే వేతనాలు జమ అవుతాయని ప్రిన్సిపల్ డా.రామ్ కిషన్ తెలిపారు. ఆసుపత్రి భవన ప్రస్తుత పరిస్థితి గురించి వారు చర్చించారు.

## విద్యానిధికి భారీ విరాళం

**రూ.10లక్షలు అందజేసిన మై హోం గ్రూప్**

**నాలుగేళ్లలో రూ.10 కోట్లు సమకూర్చడమే లక్ష్యం: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్**



కలెక్టర్‌కు రూ. 10 లక్షల చెక్కు అందజేస్తున్న మై హోమ్ సంస్థ సభ్యులు, చిత్రంలో ఎమ్మెల్యే యెన్నం

**మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి10 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ విద్యా నిధి కి 10 లక్షల రూపాయల భారీ విరాళాన్ని మై హోం గ్రూప్స్ సంస్థ ఆధ్వర్యంలో సంస్థ ప్రతినిధి –మిగతా3లో..

## మార్చి 25న ప్రాంతీయ తపాల పెన్షన్ అదాలత్

### ఏ ఎస్ పి,ఎల్ సైదా నాయక్



**గద్వాల, మార్చి 10 ప్రభాతవార్త :** ఈనెల మార్చి 25వ తారీఖున వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాద్ ప్రాంతీయ తపాల పెన్షన్ అదాలత్ నిర్వహించనున్నట్లు గద్వాల్ అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ ఎల్ సైదా నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేసారు. పోస్ట్ మాస్టర్ జనరల్ హైదరాబాద్ రీజియన్ కార్యాలయం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు అతను పేర్కొన్నారు. ఫిర్యాదులు, అభ్యంతరాల స్వీకరణకు చివరి తేదీ ఈ నెల 20వ తారీఖు అని చెప్పారు. హైదరాబాద్ రీజియన్ ప్రాంతం పోస్టల్ ఉద్యోగుల పెన్షన్ విషయాలకు సంబంధించిన ఫిర్యాదులను ది అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్, పోస్ట్ మాస్టర్ జనరల్ కార్యాలయం, హైదరాబాద్ రీజియన్, తెలంగాణ సర్కిల్, డాక్ సదన్, 5వ అంతస్తు, అబిడ్స్, హైదరాబాద్ 500001 అనే చిరునామాకు పోస్ట్ ద్వారా ఫిర్యాదులు పంపవచ్చు అని అతను ఒక ప్రకటనలో తెలిపారు.

## అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు

### జిల్లా విద్యాధికారి అంజయ్య



ఆత్మకూరులోని ప్రభుత్వ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని తనిఖీ నిర్వహిస్తున్న జిల్లా విద్యాధికారి

**ఆత్మకూరు, మార్చి 10 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి ఇంటర్ ప్రథమ, ద్వితీయ వర్షిక పరీక్షల్లో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని మన ప్రతి జిల్లా విద్యాధికారి ఏ అంజయ్య హెచ్చరించారు. సోమవారం రోజు ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, వికాస్ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి ఆయా కళాశాలల చీఫ్ సూపర్డెంట్ లకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. వార్షిక పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌కు ప్రోత్సహించిన గాని లేదా పాల్పడిన గాని ప్రభుత్వపరంగా చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. విద్యార్థినీ విద్యార్థులు ఇష్టంతో చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సిఎస్ భాగ్య వర్ధన్ రెడ్డి వికాస్ జూనియర్ కళాశాల సిఎస్ శాంతిరెడ్డిలతో పాటుగా కొత్తకోట ఇంటర్ పరీక్షల కస్టోడియన్ టీజే విశ్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పరమేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి చర్యలు



ఆత్మకూరులోని ప్రభుత్వ అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఆత్మకూరు, మార్చి 10 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని స్వయంభు చర్ల పరమేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అండదండలతో శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని దేవస్థానకమిటీ చైర్మన్ డి వెంకట్ నర్సింహారావు ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరమేష్, మాజీ మండల అధ్యక్షుడు రహమతుల్లా తదితరులు వెల్లడించారు. ఈ మేరకు సోమవారం రోజు ఆత్మకూరులోని ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి పరమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా దిగ్విజయంగా పూర్తి చేశామని భవిష్యత్తులో పరమేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయింపజేసి చెరువుకట్ట పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బ్రహ్మోత్సవాలకు ప్రభుత్వ విభాగాలకు చెందిన అన్ని శాఖల అధికారులు తమ వంతు సహాయ సహకార అందించి దిగ్విజయం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లుగా వారు తెలిపారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగొండ శ్రీనివాసులు, వెంకటేష్, గణేష్ ,దామోదర్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గుమ్మడం గ్రామంలో గడ్డివాముల దగ్ధం

### నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



దగ్ధమైన గడ్డివాములను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

**పెబ్బేరు, మార్చి 10 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలో ఆదివారం రాత్రి అనుకోకుండా గడ్డివాములు దగ్ధమయ్యాయి. సోమవారం రోజు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి.బాల్ రెడ్డి, మండ్ల రాజు మాట్లాడుతూ గుమ్మడం గ్రామంలో ఆదివారం రాత్రి 7 గంటల 15 నిమిషాలకు గుర్తు తెలియని వ్యక్తులు రైతులకు సంబంధించిన వరి, గడ్డి వాములు ,బుడ్డ పొట్టు ,దాదాపు 2 లక్షల విలువైన ప్రసగాసం దగ్ధం జరిగింది. పశుగ్రాసాన్ని దగ్ధం చేసిన వ్యక్తిని గుర్తించి చర్యలు తీసు కోవాలని నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలని వారికి నష్టపరిహారం చెల్లించాలని పశువులకు పశుగ్రసం ఇవ్వాలని డిమాండ్‌చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ ప్రజా ప్రతినిధులు స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఎం పెబ్బేర్‌శాఖ కార్యదర్శి ఎండి పెద్దకాజా, సిపిఎం మాజీఎంపిటిసి జి బాలయ్య,గుమ్మడం సిపిఎం నాయకులు వెంకటస్వామి,గ్రామపెద్దలు చెన్నయ్య, నాగేష్,నష్టపోయిన రైతులు కృష్ణయ్య,మసుమ్,వెంకటేశ్వర్లు,బాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి



సావిత్రిబాయి పూలె వర్ధంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**మక్తల్‌టౌన్, మార్చి 10 ప్రభాతవార్త:** అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి గారి 128వ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ మహారాష్ట్రలోని సతార జిల్లా నైగాన్ గ్రామంలో పుట్టిన సావిత్రి భాయి పూలే తన భర్త మహాత్మ జ్యోతిబాపూలే ద్వారా విద్య నేర్చుకొని మొట్టమొదటిసారిగా 1848 లో పాఠశాలను ఏర్పాటుచేసి దేశంలోనే బాలికలకు చదువు చెప్పి మొదటి మహిళాఉపాధ్యాయురాలుగా కీర్తి గడించిందన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, అధ్యక్షులు పోలప్ప, జ్యోతిరావు పూలే బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్, బీఎస్పీ అసెంబ్లీ ఇన్చార్జ్ పాలెం వెంకటయ్య, కేవీపీఎస్ నాయకులు విజయ్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జీర్గల్ నాగేష్,రాకేష్,ఆర్టీఐ జిల్లా నాయకులు గొల్లపల్లి నారాయణ, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పోర్ల నరసింహులు,బిహెచ్పిఎస్ ప్రధాన కార్యదర్శి కళ్యాణం రాజు, యాదగిరి జిల్లా అధ్యక్షులు మల్లయ్య, స్వేరో రవికుమార్, అంబేద్కర్ యువజన సంఘం,మక్తల్ సభ్యులు తల్వార్ నరేష్, శ్రీహరి బ్యాగరి, తేజ,రమేష్,మారుతి,అనిల్,గణేష్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి అవార్డుల్లో విద్యార్థుల ప్రభంజన



**పెబ్బేరు, మార్చి 10 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్నటువంటి లిటిల్ స్కాలర్స్ గ్రామర్ స్కూల్ పాఠశాల విద్యార్థులు ఎయిమ్స్ ఒలంపియాడ్ లో జాతీయ స్థాయిలో,స్కూల్‌జోన్ లెవెల్లో అవార్డుల మోతలను మోగించడం జరిగింది. జాతీయ స్థాయిలో జ్ఞాపికా రెడ్డి, నిహాల్, చందన, మనోహార్ గౌడ్, ఎం పవన్ కుమార్ అనే విద్యార్థులు, స్కూల్ జోన్ స్థాయిలో వివిధ తరగతులకు చెందినటువంటి మరో 20 ర్యాంకులను సాధించడం జరిగింది. ఈ అవార్డులు పొందినటువంటి విద్యార్థినీ, విద్యార్థులకు హైదరాబాద్ రవీంద్ర భారతిలో అవార్డు లను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ప్రభావతి,పాఠశాల యొక్క ప్రధాన సలహాదారులు ఎం. వెంకటయ్య, పాఠశాలకు చెందినటువంటి ఉపాధ్యాయ బృందం వి నరేష్ చారి, ఎంఎ అక్రమ్, ఉమేష్, ప్రియాంక ఈ యొక్క అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొని, మారుతున్నటువంటి ఈ పోటీ ప్రపంచంలో అధునాతన విద్యను, సాంకేతిక విద్యను అలవర్చుకోవాలని ఆరోగ్యకరమైనటువంటి పోటీ ద్వారా విద్యార్థుల యొక్క నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని పాఠశాల యొక్క యాజమాన్యం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించి, వారిని అభినందించడం జరిగింది.

# వేసవి కాలంలో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి



వడదెబ్బ నుండి రక్షించుకుందాం అనే గోడపత్రికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి టౌన్, మార్చి 10 ప్రభాతవార్త:** వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బ తగలకుండా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో డీఎంహెచ్ఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎన్పిసీహెచ్ హీట్ వేవ్ టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఉదయం, సాయంత్రం వేళల్లో పనులు చేసుకోవాలని, అత్యవసర పనులు ఉంటే మాత్రమే మధ్యాహ్నం బయటకు వెళ్లాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ఎండల తీవ్రతపై అప్రమత్తమై తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బయటకు వెళ్ళినప్పుడు తాగునీరు వెంట తీసుకెళ్లాలని, వీలైనప్పుడల్లా తగినంత నీరు తాగాలని సూచించారు. అదేవిధంగా, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఆరు బయట పనిచేసే కార్మికులు ఎండల నుంచి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండ వేళల్లో బయటికి వెళ్లే సమయంలో కాటన్ దుస్తులు ధరించి, గొడుగు గాని టోపి గానీ పెట్టుకొని వెళ్లాలని సూచించారు. ఎండ దెబ్బ తగిలిన లక్షణాలు కనిపిస్తే వెంటనే చల్లని ప్రదేశానికి వెళ్లి ద్రవపదార్థాలు తాగి వైద్య సహాయం పొందాలని విజ్ఞప్తి చేశారు. చిన్నపిల్లలు, శిశువులు, గర్భిణీ స్త్రీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా రూపొందించిన "వడదెబ్బ నుండి రక్షించుకుందాం " అనే గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, వివిధ జిల్లా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### అనధికార లే ఔట్లు క్రమబద్ధీకరణకు 31లోగ వాడుకుంటే

## 25 శాతం రాయితీ వస్తుంది : జిల్లా కలెక్టర్ సంతోష్



అధికారులతో సమీక్ష చేస్తున్న జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల, మార్చి 10 ప్రభాతవార్త :** అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణకు ఈ నెల 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకుంటే 25 శాతం రాయితీ లభిస్తుందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. సోమవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ, సంబంధిత అధికారులు, లే ఔట్ ఓనర్లతో కలిసి లే ఔట్ల క్రమబద్ధీకరణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2020 ఆగస్టు 26 నాటికి లే ఔట్‌లో 10 ప్లాట్లు రిజిస్టర్ అయితే, మిగిలిన వాటికి కూడా ఎల్ఆర్ఎస్ కింద క్రమబద్ధీకరణ అవకాశం కల్పించబడిందన్నారు. సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణీత నమూనాలో నూతన దరఖాస్తులు స్వీకరించి ఎల్ఆర్ఎస్ కోసం మునిసిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరిస్తారన్నారు. లే ఔట్ ఓనర్లు తాము చెల్లింపులు చేయడంతో పాటు, వినియోగదారులకు అవగాహన కల్పించి, వారు క్రమబద్ధీకరణ కోసం చెల్లింపులు చేయడానికి ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. చెల్లింపులు చేసిన వారికి 34 రోజుల్లో అనుమతులు మంజూరు చేయబడతాయని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ ప్రక్రియను ప్రాధాన్యతగా తీసుకుని, లేఔట్ ఓనర్లతో వాట్సాప్ గ్రూప్‌లు ఏర్పాటు చేసి, అవసరమైన పత్రాలు, ప్రభుత్వ ఉత్తర్వులను అందించాలన్నారు. ఎల్ఆర్ఎస్ ద్వారా వచ్చే నిధులను లే ఔట్లలో రోడ్లు, విద్యుత్తు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగించబడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ లే ఔట్లను క్రమబద్ధీకరణ చేసుకోవాలన్నారు. ఈ నెల 31 వరకు ప్రభుత్వ అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25 రాయితీ పొందాలి అన్నారు. ఈ సందర్భంగా లే ఔట్ ఓనర్ల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, లేఔట్ ఓనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు చదువుతో పాటు ఆత్మ రక్షణలో నైపుణ్యం కలిగి ఉండాలి

### జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి వి రజని




సదస్సులో మాట్లాడుతున్న డి.ఎల్.ఎస్.ఎ సెక్రటరీ వి రజని

**ఖిల్లాఘణపురం మార్చి 10 ప్రభాతవార్త :** బాలికలు చదువుతో పాటు ఆత్మరక్షణ లో నైపుణ్యం కలిగి ఉండాలని సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను ధైర్యంగా ఎదుర్కోవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ న్యాయమూర్తి వి రజని అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లా న్యాయ సేవా సంస్థ పనితీరు, ఏ విధంగా సంస్థ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలలో విద్యార్థులలో చట్టాలపై అవగాహన కల్పిస్తుందో తెలియజేశారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమైన చట్టాలను వివరించడంలో భాగంగా బాల్యవివాహాల చట్టం ఫోక్సో యాక్ట్ మోటార్ వెహికల్ యాక్ట్ బాల కార్మికుల చట్టం గురించి తెలియజేశారు. అదేవిధంగా పిల్లలు మొబైల్ లో వీడియో గేమ్స్ ఆడుతూ గుర్తు తెలియని లింక్స్ ను క్లిక్ చేయరాదని అలా చేయడం వల్ల తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బులను సైబర్ నేరగాళ్లు దోచుకుంటారని తెలియజేశారు. ఉచిత న్యాయ సలహాలు కొరకు 15100 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలికలు ప్రదర్శించిన ఆత్మరక్షణ విద్యలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సఖి లీగల్ కౌన్సిల్ డి కృష్ణయ్య, పారా లీగల్ వాలంటీర్ అహ్మద్ ప్రధానోపాధ్యాయులు మునావర్ సుల్తానా ,లలిత ,ప్రశాంతి , ఆత్మరక్షణ విద్య గురువులు శేఖర్, వరుణ్ ,శివ పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి ముందుకు వచ్చిన దాతలు

**ఉప్పునుంతల, మార్చి 10 ప్రభాతవార్త :** మండలంలోని మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి నిర్మాణ పనులు చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో విశ్రాంతి గదుల నిర్మాణానికి పెద్దాపురం గ్రామానికి చెందిన మొల్గర అరుణ, మధుసూదన్ రావు లు మూడు లక్షలు, మామిళ్ళపల్లి గ్రామానికి చెందిన మో కురాల బాలమ్మ, సోపులు గౌడు రూ. 2 లక్షలతో భవనం నిర్మించారు. అదేవిధంగా ఆలయంలో నూతన హుండిలకు మామిళ్ళపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయ కమిటీ డైరెక్టర్, అచ్చంపేట మండలం పుల్జాల గ్రామానికి చెందిన ఎలుక స్వరూప సుదర్శన్‌రెడ్డిలు, మామిళ్ళపల్లి గ్రామానికి చెందిన క్రీ.శే. నల్లగంటి బాల కిష్టమ్మ, క్రీ.శే నల్ల గంటి జంగయ్య జ్ఞాపకార్థం వారి మనుమనుల ఆర్థిక సహకారంతో హుండీలను ఏర్పాటు చేశారు. దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న వారిని ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, కార్యనిర్వాణాధికారి నరసింహులు, పాలక మండలి సభ్యులు మొల్గర వేణుగోపాల్ రావు ( సీనియర్ న్యాయవాది), చలమల గణేష్ గౌడ్, బుదగం శ్రీనివాస్ గౌడ్, చెవ్వ కృష్ణయ్య, కన్నోజు ప్రదీప్ ప్రసాద్, ఎలుక స్వరూప సుదర్శన్ రెడ్డిలు ప్రత్యేకంగా అభినందించారు.

**నేడు ఆలయంలో.....** శ్రీ లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల భాగంగా మొదటి రోజైన మంగళవారం స్వామివారికి అభిషేకం, స్వస్తి, పుణ్యా వచనం, విశ్వక్సేన, ఆరాదనం, పుణ్యాహవచనము, ఋత్విగరవణము, మృత్యం గ్రహణం, అధ్యయనోత్సవ కార్యక్రమం, అంకురార్పణము కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్, పాలకమండలి సభ్యులు పేర్కొన్నారు.

### విద్యార్థులకు పౌష్టికాహారం కోసం

## విరాళం అందజేత

### పిల్లి కండ్ల రామకృష్ణ ఉపాధ్యాయులు

**ధన్వాడ మార్చి 10 ప్రభాతవార్త:** ధన్వాడ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో కుస్తీ పోటీలలో పాల్గొన్న విద్యార్థుల కు పౌష్టిక ఆహారం నిమిత్తం వారికి బలవర్ధక ఆహారంలో భాగం గా డ్రై ఫ్రూట్స్ కోసం గాను భద్రాద్రి రామయ్య ఫౌండేషన్ అధ్య క్షులు పిల్లి కండ్ల రామకృష్ణ ఉపాధ్యాయులు భద్రాద్రి రామకార్యం పేరున చేయు విరాళమును తన తల్లిదండ్రులు పేరపల్ల వాస్తవ్యు లు పిల్లి కండ్ల జయశ్రీ వెంకట్ రాములు చేతుల మీదుగా చెక్కు రూపంలో రూ.11,116/లు అదేవిధంగా ధన్వాడ మండల కేం ద్రంలోని దివ్యాంగ విద్యార్థుల స్పెషల్ ఎడ్యుకేషన్ సెంటర్ లోని విద్యార్థులకు విద్యుద్దీకరణ కోసం గాను రూ.5 వేలు పాఠశాల ప్రధానోపాధ్యాయులగు శ్రీ నరసింహ చారి సార్‌కు అందజేశారు. కార్యక్రమంలో భద్రాద్రి రామయ్య ఫౌండేషన్ సభ్యులు సతీష్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు సుభాషిని, అమూల్య, రేఖ, సురేష్ బాబు, వెంకటయ్య ,శ్రీనివాస్, నర్సింగ్ రాజ్, నెల్సన్ పిఈటి, శ్రీనివాస్ ,పార్వతి, సునీత, వెంకటమ్మ ,సౌభాగ్య లక్ష్మి, జగదీష్, రామకృష్ణారెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

## ఆన్లైన్ కొనుగోళ్లతో జాగ్రత్త

**ఖిల్లాఘణపురం, మార్చి 10 ప్రభాతవార్త :** సెల్ ఫోన్ల ద్వారా ఆన్లైన్లో వస్తువులు, బట్టలు కొనుగోళ్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. విలువైన వస్తువులు స్వయంగా షాపులకు వెళ్లి కొనుగోలు చేయాలని ఆన్లైన్ వస్తువులు కొనుగోలు చేసి మోస పోయిన వారు అంటున్నారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన గొడుగు హర్షవర్ధన్ అనే యువకుడు వారం రోజుల క్రితం ఆన్లైన్ లో రెండు ప్యాంట్లు బుక్ చేశాడు. సోమవారం కొరియర్ ద్వారా డెలివరీ వచ్చింది వెయ్యి రూపాయలు ఇచ్చి కొరియర్ విప్పి చూడడంతో రెండు ప్యాంట్లు పాతవి చిరిగిపోయి ఉండడం చూసి అవాక్కయ్యాడు. కొరియర్ డెలివరీ బాయ్ ని పట్టుకుని డబ్బులు వాపస్ ఇవ్వాలని గొడవ పడడంతో తనకు బట్టలతో సంబంధం లేదని నేను కొరియర్ బాయ్ మాత్రమేనని చెప్పాడు. గొడవ పెద్దది అవుతుండడంతో వెయ్యి రూపాయలు ఇచ్చి వెళ్ళిపోయాడు. ఆన్లైన్లో కొనుగోలు చేసే వారందరూ కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పలు వివాహ శుభ కార్యాలకు హాజరైన ఎమ్మెల్యే

**కోయిలకొండ, మార్చి 10 ప్రభాతవార్త :** మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుమలోనిపల్లి సురేందర్ రెడ్డి కుమారుడు నవీన్ కుమార్ రెడ్డి చైతన్య రెడ్డి దంపతుల వివాహ శుభకార్యానికి సోమవారం నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెరికివీడు సత్యపాల్ రెడ్డి, నాయకులు పిట్ల శేఖర్, వేముల జగన్ గౌడ్, మాజీ ఎంపిటిసి బండి యాదవ్ కుమార్, రామస్వామి, దిలీప్ శర్మ, రవి నాయక్, సంఘనోని పల్లి నారాయణరెడ్డి, మోహన్ రెడ్డి , బూరుగుపల్లి మధుసూదన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

### నేషనల్ లెవెల్ కరాటే, కుంగ్ ఫూలో

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



పతకాలు సాధించిన విద్యార్థులు

**మక్తల్ టౌన్ మార్చి 10 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా కొత్తూరు ప్రాంతంలో నేషనల్ లెవెల్ కరాటే అండ్ కుంగ్ ఫు పోటీలు నిర్వహించడం జరిగింది. మన నారాయణపేట జిల్లా ప్రాంతం నుండి విద్యార్థులు పాల్గొని బంగారు వెండి, కాంస్య పథకాలతో పాటు గ్రాండ్ ఛాంపియన్స్ కూడా గెలవడం జరిగింది. అసమాన క్రీడలు ప్రదర్శించి బంగారు పతకాలు సాధించిన విద్యార్థులలో బి.మాయ, దీక్షిత, నీహాల్, కె.వర్షిత్, వీక్షితలు వెండి పతకాలు సాధించిన విద్యార్థులలో అక్షిత, వంశీకృష్ణ, కాంస్య పతకాలు సాధించిన వారు సంతోష్, నీతో, మొబీనాలో అసమాన క్రీడలు ప్రదర్శించి నారాయణపేట జిల్లా ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కరాటే చీఫ్ ఎగ్జామినర్ సి.అంబ్రేష్ తెలిపారు. ఈ కరాటే స్పోర్ట్స్ కోటాలో ఉండడం చాలా అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే వ్యవస్థాపకులు సలాం బిన్ ఉమర్, టోర్నమెంట్ ఇంచార్జ్ మహమ్మద్,సలీం,కరాటేమాస్టర్లు ధరణి,ధనుష్,క్రిష్ణాంగి, దీక్షిత, అక్షయ,హర్షవర్ధన్, శంకర్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### "టంకరి శివప్రసాద్ యాదవ్"కు

## గౌరవ "డాక్టరేట్" ప్రధానం




గౌరవ డాక్టరేట్‌ను అందుకుంటున్న టంకరి శివప్రసాద్

**మహబూబ్‌నగర్, మార్చి 10 ప్రభాతవార్త :** గౌరవ "డాక్టరేట్" అవార్డు పొందిన "సహాయ ఫౌండేషన్" వ్యవస్థాపక అధ్యక్షులు "టంకరి శివప్రసాద్‌యాదవ్"డాక్టరేట్‌ను అందుకున్నారు. ఆయన సహాయ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ స్థాపించి "తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,కర్ణాటక,ఢిల్లీ"లాంటి రాష్ట్రాల్లో దాదాపుగా "5000" మందికి పైగా రక్త దానాలు, తెల్ల రక్త కణాల దానాలు, ప్లాస్మా దానాలు, ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ఎంతో మంది ప్రాణాలు కాపాడటం జరిగింది. ఇలాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేయడాన్ని గుర్తించినటువంటి "గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ" వారు "తమిళనాడు" రాష్ట్రంలోని "ఊటీ"లో గల "హెచ్,ఎ,డి,పి రిసోర్సు సెంటర్ ఫర్ ట్రైబల్ కల్చర్ హాల్లో "రామచంద్రపుర్" గ్రామం, మహబూబ్‌నగర్ జిల్లా తెలంగాణ రాష్ట్రానికి చెందిన "సహాయ ఫౌండేషన్" వ్యవస్థాపక అధ్యక్షులు "టంకరి శివప్రసాద్ యాదవ్"కు గౌరవ "డాక్టరేట్" ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో "గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ" చైర్మన్ డా.పి.మన్యుయల్, వైస్ ఛాన్సలర్ ఫార్మర్ జడ్జ్ డా.కె.వెంకటేషన్, డైరెక్టర్ డా.ఎం.రామచంద్ర, జాయింట్ డైరెక్టర్ డా.ఆరిఫుద్దీన్, తమిళనాడు రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ కలెక్టర్ కె.సంపత్, ఊటీ ఎమ్మెల్యే.ఆర్.గణేష్, కౌన్సిల్ మైన్మర్ ప్రొ॥ డా.జె.రంగరాజన్, డిప్యూటీ పోలీస్ కమిషనర్ కె.మనోహర్, కోయంబత్తూర్ రిటైర్డ్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ రామచంద్రన్, ఇండియా ఎర్త్ క్లాసిక్ విన్నర్ డా.జయ మహేష్, మైన్మర్ డి,బి,యు ఇంటర్నేషనల్ కాలేజ్ చైర్మన్ టిన్ జాన్ క్యావ్, గ్రీన్ వాలే ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ వి.ఆర్.ద్రావీయం , డైరెక్టర్ ప్వేన్ట్ మార్ హన్, ఇండియన్ ఇంప్రూవ్మెంట్ ట్రస్ట్ జాయింట్ డైరెక్టర్ డా.కె.వలర్ మాతి, ఢిల్లీ పబ్లిక్ ఇంటర్నేషనల్ స్కూల్ సౌత్ ఇండియా డైరెక్టర్ ఎ.రామకృష్ణ, పాండిచ్చేరి పోలీస్ ఎస్పీ డా.ఎన్.రామచంద్రన్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నేషనల్ కమిషనర్ డా.కె.సుకుమారా ఈ కార్యక్రమంలో జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులు పాల్గొన్నారు.

## సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి



**ఖిల్లాఘణపురం మార్చి 10 ప్రభాతవార్త :** సమాజంలో అసమానతల మార్పు కోసం కష్టపడ్డ వీర వనిత సావిత్రిబాయి పూలే అని విశ్వ బ్రాహ్మణ మండల అధ్యక్షుడు కమ్మరి గోపి అన్నారు. సోమవారం సావిత్రిబాయి వర్ధంతి సందర్భంగా స్థానిక బస్టాండ్ ఆవరణలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆడబిడ్డల చదువుతో పాటు మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన గొప్ప మహిళా సంఘసంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు డ్రైవర్ రాములు, దీర్ఘాయు, మంగలి నరేందర్, తానాజీ, ఆటో డ్రైవర్లు తుఫాన్ డ్రైవర్లు గ్రామ యువకులు పాల్గొన్నారు.

### విద్యార్థులు రాత

## నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

**కృష్ణ,మార్చి 10 ప్రభాతవార్త :** సోమవారం ప్రాథమిక పాఠశాల ముడుమాలను మండల విద్యాధికారి నిజాముద్దీన్ సందర్శించారు. ఈ సందర్భంగా 3,4,5వ తరగతి విద్యార్థుల తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం యొక్క నోటు పుస్తకాలను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. తదనంతరం తెలుగు, ఆంగ్ల పాఠ్యాంశాలను విద్యార్థులతో చదివించి, వారి పఠన సామర్థ్యాలను పరీక్షించారు. అదేవిధంగా పాఠశాలలలో అమలవుతున్న ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) పైలెట్ ప్రాజెక్ట్, 40రోజుల ప్రణాళిక అమలు, మధ్యాహ్న భోజనం అమలు, ఉపాధ్యాయుల, విద్యార్థుల హజరు తదితర అంశాలను పరిశీలించి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ఉపాధ్యాయులు భారతి, రవి కుమార్, ఆస్మా నిషాత్, జ్యోతి ఉన్నారు.

## క్షతగాత్రులకు పరామర్శ



క్షత గాత్రులను పరామర్శించిన సుభాన్, ఏమునప్ప గౌడ్

**గద్వాల,మార్చి10 ప్రభాతవార్త:** గద్వాలజిల్లా కేంద్రంలోని జమ్మిచేడు దగ్గర బొలెరో వాహనం ప్రమాదం జరిగి తీవ్రంగా గాయపడిన 31మందిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చడంతో విషయం తెలిసిన వెంటనే గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి స్థానిక చైర్మన్‌లు,చైర్మన్ సుభాన్ ని,జమ్ములమ్మ ఆలయ చైర్మన్ వెంకట్రాములుని ఆసుపత్రికి పంపించి క్షతగాత్రుల పరామర్శించారు. పరిస్థితి తెలుసుకొని ఎమ్మెల్యేకి వివరించారు. విషయం తెలిసిన ఎమ్మెల్యే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. వీరితో పాటు పూడూర్ మాజీ సర్పంచ్ లక్ష్మి నారాయణ రెడ్డి, భగీరథ వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల ప్రదానం

**కల్వకుర్తి, మార్చి10 ప్రభాతవార్త:** కల్వకుర్తి క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల క్రీడోత్సవాలు విజయవంతంగా ముగిసాయని డివిజన్ అధ్యక్షుడు రాజేందర్ తెలిపారు. స్థానిక మినీ స్టేడియంలో గత 2 రోజులు క్లాస్మేట్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న క్రికెట్ షటిల్ టోర్నమెంట్ ఘనంగా ముగించారు.బహుమతుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ మాధవరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులు భవిష్యత్తు విద్యార్థుల మార్గదర్శకులు అని తెలిపారు. ఆదే విధంగా క్లాస్మేట్ క్లబ్ వ్యవస్థాపకులు వాస రాఘవేందర్ మాట్లాడుతూ ఇలాంటి క్రీడలను ఉపాధ్యాయులకు నిర్వహించడం చాలా గొప్ప విషయం, అభినందనీయమని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి క్రీడలు నిర్వహించాలని ఉపాధ్యాయులను కోరారు. క్రీడలలో విజేతలుగా క్రికెట్ క్రీడా విన్నర్స్ కల్వకుర్తి మండలం. క్రికెట్ క్రీడాలో రన్నర్స్ వంగూరు మండలం.షటిల్ క్రీడలో విజేతలు మొదటి బహుమతి అంజి,రామకృష్ణ, కల్వకుర్తి ద్వితీయ బహుమతి శశాంక్, బాబురావులకు అందించారు.ఈ కార్యక్రమంలో క్లాస్మేట్ క్లబ్ రాష్ట్ర కోశాధికారి పరమేశ్వర్, జిల్లా అధ్యక్షులు ప్రసాద్, జిల్లా కార్యదర్శి లక్ష్మినరసింహారావు, శోభన్‌బాబు, డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రాజేందర్, క్లాస్మెంట్ క్లబ్ సభ్యులు చంద్రశేఖర్, రఘురాంరావు, నరేష్, ఉపాధ్యాయులు చంద్రమోహన్, శశాంక్, ప్రకాష్, సాయి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ కిట్ల పంపిణీ

- రంజాన్ మాసంలో దాన ధర్మాలు చేయడం గొప్ప కార్యం
- కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్

**కల్వకుర్తి, మార్చి 10 ప్రభాతవార్త:** ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో పేదలకు అభాగ్యులకు దాన ధర్మాలు చేయడం గొప్ప కార్యమని కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. రంజాన్ మాసం పురస్కరించుకొని సోమవారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని దర్గా ఏ హజర్ వద్ద ఫైజ్ ఏ మోయిన్ ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ షకీల్ చిస్తీ కల్వకుర్తి పట్టణంలోని 50మంది నిరుపేదలు, అభాగ్యుల కోసం రంజాన్ కానుకగా సమకూర్చిన నిత్యవసర సరుకులను కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై అర్హులైన నిరుపేదలు అభాగ్యులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో నిరుపేద అభాగ్యుల కోసం ఫైజ్ ఏ మోయిన్ ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ షకీల్ చిస్తి ఇలాంటి గొప్ప సేవా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఫైజ్ ఏ మోయిన్ ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ షకీల్‌చిస్తి మాట్లాడుతూ పవిత్రరంజాన్ మాసంలో పేద ప్రజలకు చేయూత నివ్వడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఫైజ్ ఏ మోయిన్ ట్రస్ట్ ద్వారా ముందు ముందు కల్వకుర్తి పట్టణంలో పేద ప్రజల కోసంమరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు నయీం,షేక్ ఏజాస్,గోరటి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మసూద్, ఎఐఎంఐఎం పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సాబేర్,యహియాఖాన్, రవిగౌడ్,దున్న సురేష్, పడకంటి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ధీర అసమాన్య శూర పుస్తకం ఆవిష్కరణ

**గద్వాల, మార్చి 10 ప్రభాతవార్త :** 640 పేజీలతో 126 మంది ధీర వనితల నిజ జీవిత గాథలతో జ్యోతి వలబోజు సంపాదకీయములో ప్రచురితమైన ధీర అసామాన్య శూర అనే పుస్తకం మొదటి ఎడిసన్ సోమవారం హైదరాబాద్,ఉప్పల్ లోని సుజనాలయ మిషన్ ఇఫోకస్ భవనము నందు ప్రముఖులు,రచయిత్రులు పెద్దల సమక్షంలో పుస్తకావిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. అందులో గద్వాల వాస్తవ్యులు సరిత రవిప్రకాష్ కూడా చాగాపురం సావిత్రమ్మ ఖమ్మం సుధా టీచర్ అనే ఇద్దరు ధీర వనితల నిజ జీవిత గాథలను వ్రాసి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికెట్ పొందడం గద్వాలకు ఎంతో గర్వకారణం. ప్రముఖ రచయిత్రి జలంధర చంద్రమోహన్ చేతుల మీదుగా "ధీర" అసామాన్య శూర బుక్ అందుకోవడం మరో విశేషం.

## పీజీ సెంటర్ ఉమెన్స్ హాస్టల్‌లో హెల్త్ క్యాంప్ నిర్వహణ

**గద్వాల, మార్చి 10 ప్రభాతవార్త :** పీజీ సెంటర్ గద్వాల మహిళల వసతి గృహం లో సోమవారం ఉప్పేరు మెడికల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ ఏంజెల్,మెడికల్ ఆఫీసర్స్ ఆర్బీఎస్ కే డాక్టర్ శరణ్య, డాక్టర్ సమీమ్ కౌసర్‌లు పాల్గొని విద్యార్థినులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందించారు.వివిధరకాల అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. ఆరోగ్యంగా ఉండడానికి జాగ్రత్తలు సూచించారు. కొంతమంది బ్లడ్ శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కుపంపడం జరిగింది.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చెవ్వ వెంకట్‌రెడ్డి హాస్టల్లో అమ్మాయిలు ఎదుర్కొంటున్నఅనారోగ్య సమస్యలపై స్పందించి వైద్య సహాయం అందించి నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి సూపర్వైజర్, బి.శ్వేత ఎం ఎల్‌హెచ్ పివిజయలక్ష్మి ఏఎన్ఎంఅగ్రహారం మహాలక్ష్మి, జయలక్ష్మి,కల్పనఆశా వర్కర్లు పాల్గొన్నారు. అధ్యాపకులుఅరవింద,డా.గోపీనాథ్ రాథోడ్ , నమ్రత బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## పేదలకు ఇండ్ల స్థలాలను పంపిణీ చేయాలి

**కొల్లాపూర్, మార్చి10 ప్రభాతవార్త :** కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని పెంట్లవెల్లి మండలంలో సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలందరికీ ఇళ్లస్థలాలు పంచాలని డిమాండ్ చేస్తూ మండల తాసిల్దార్ కార్యాలయంలో ధర్నా నిర్వహించి తాసిల్దార్ జయసింహకి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రంఅందజేశారు. ఆ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ గతంలో 20 సంవత్సరాల క్రితం అప్పటి రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఉద్దేశంతో సర్వే నెంబర్ 22, 27లో 14 ఎకరాల 39 గంటల భూమిని కొనుగోలు చేసిందనీ ఆ భూమిని పేదలకు పాలక వర్గాలు పంచకపోవడంతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ భూమిని గుర్తించి, పేదలందరి సమీకరించి ఆ స్థలంలో గుడిసెలు వేసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. పాలకుల పాపం పేదలకు శాపం అనే విధంగా పాలకవర్గాలు అవలంబించాయని ఆయన విమర్శించారు. పెంట్లవెల్లి మండల కేంద్రంలోచాలామంది నిరుపేదలు ఇల్లు లేక కిరాయి ఇండ్లలో నివసిస్తున్నారని, ఒకే ఇంట్లో నాలుగు ఐదు కుటుంబాలు నివసిస్తూ దుర్భరమైన జీవనం కొనసాగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ స్పందించి వెంటనే పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జటప్రోలు గ్రామంలో ఉన్న 177 సర్వే నెంబర్‌లో ఉన్న ప్రభుత్వ భూమిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారి ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు హనుమంతు, శ్రీనివాసులు, కుర్మయ్య, తిమ్మ స్వామి,గోవిందమ్మ, పెంటయ్య, ఓంకార్ అమ్మ, లక్ష్మి ఖాదర్, బి. వెంకటస్వామి, అలివేల తదితరులు పాల్గొన్నారు.

## 28 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత

**మద్దూర్, మార్చి10 ప్రభాతవార్త:** మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి అక్రమంగాదేవరకద్ర నుండి కర్ణాటక రాష్ట్రా నికి బొలెరో వాహనంలో 28 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ తరలి స్తుంటే పెట్రోలింగ్ నిర్వహిస్తున్న మద్దూర్ పోలీసులు బూనీడు గ్రామ శివారులో అర్ధరాత్రి బొలెరో వాహనాన్ని పట్టుకొని విచారించి పోలీస్ స్టేషన్‌కు తరలించి డిటి ఆనంద్ పంచనామా అనంతరం పిడిఎస్ రైస్ ఓనర్ దుబ్బ శ్రీనివాసులు డ్రైవర్ పరు శురాంపై కేసు నమోదు చేయడం జరిగిందని మద్దూర్ ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు. మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా పిడిఎఫ్ రైస్‌ని నిల్వ ఉంచిన, రవాణా చేసిన,ఇతరులకు అమ్మిన వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

**కొల్లాపూర్, మార్చి 10 ప్రభాతవార్త:** కొల్లాపూర్ మండల కేంద్రంలో భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా కొల్లాపూర్ మండల మహాసభ మల్లేశ్వరి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన మండల అధ్యక్షురాలుగా మల్లేశ్వరి, ఉపాధ్యక్షురాలుగా లలిత, రేణుక, మండల కార్యదర్శిగా బి.పార్వతమ్మను ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శులుగా చంద్రకళ,వెంకటమ్మ,రజిత కమిటీ సభ్యులుగా చెన్నమ్మ ,లక్ష్మి, ఎల్లమ్మ, యాదమ్మ,జగదంబ, లక్ష్మిదేవి, సాయి, శాంతమ్మ ,భాగ్యమ్మ, బాలమ్మ, చిట్టెమ్మ 18 మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్ష కార్యదర్శులు మల్లేశ్వరి, పార్వతమ్మలు మాట్లాడుతూమండలంలో మహిళా సమస్యలపై నిరంతరం పనిచేస్తామనివారన్నారు .మహిళా సమస్యల పైన మహిళా హక్కుల సాధన కోసం నిరంతరం పనిచేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## నల్లగుట్టతండా బీటీ రోడ్డుకు ఎమ్మెల్యే జీఎంఆర్ శంకుస్థాపన

**భూత్పూర్,మార్చి 10,ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు నల్లగుట్ట తండాకు రు.మూడున్నర కోట్ల వ్యయంతో నిర్మించే మూడున్నర కిలోమీటర్ల బీటీ రోడ్డుకు సోమవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు.అనంతరం భూత్పూర్ పట్టణ కేంద్రానికి సమీపంలోని కేజీబీవీ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన జంతు జనన నిర్మూలన కేంద్రాన్ని ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రావులపల్లి నర్సింహులు,ఎస్టీ సెల్ అధ్యక్షుడుహరియా నాయక్‌తో పాటు పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లిక్కివిజయ్‌గౌడ్ నాయకులు లాలూ నాయక్, నిమ్మల సాయికుమార్,పవన్,శివరాములు,మాసగౌడ్, రాంరెడ్డి పాల్గొన్నారు.

## బొలెరో ప్రమాద క్షతగాత్రులను పరామర్శించిన మాజీ జెడ్పి చైర్ పర్సన్

**గద్వాల, మార్చి 10 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని జమ్మిచేడు దగ్గర బొలెరో వాహన ప్రమాదంలో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మాజీ జడ్పి చైర్మన్ సరిత తిరుపతయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ పరామర్శించారు. విషయం తెలుసుకున్న జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జిసరిత, మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్ తో కలిసి క్షతగాత్రులను పరామర్శించి, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను సరిత సూచించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## నేర రహిత సమాజ నిర్మాణంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

- వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్
- పోలీసు, ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటు

**శ్రీరంగాపూర్ మండల్ మార్చి10 ప్రభాతవార్త:** నేరాలను నియంత్రించడంతో పాటు నేరస్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలకంగా నిలుస్తాయని వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సోమవారం రోజు వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో గ్రామాలలో దాతలు, ప్రజల భాగస్వామ్యంతో పోలీస్ శాఖ ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు, కంట్రోల్ పాయింట్లను శ్రీరంగాపూర్ పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతతో సీసీకెమెరాలు అందుబాటులోకి వస్తున్నాయని వీటిని ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయడం ద్వారా నేర రహిత సమాజాన్ని నిర్మించడంలో సీసీకెమెరాలు కీలకంగా మారుతున్నాయని చెప్పారు. అనేక కేసులను చేదించడంలో,దొంగతనాలు జరిగినప్పుడు సీసీ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించినట్లు ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని అప్పుడే గ్రామీణ ప్రాంతాలలో నేరాలను నియంత్రించడంతోపాటు అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రశాంత వాతావరణం కల్పించేలా చేయడంలో సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని ఆయన చెప్పారు.అంతేకాకుండారోడ్డు ప్రమాదాలు జరిగే సందర్భంలో చాలా కేసులలో గుద్ది పారిపోయే వాహనాలను గుర్తించే అవకాశం సైతం సీసీ కెమెరాలతో కలుగుతుందన్నారు.శ్రీరంగాపూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను సహకరిస్తూ ప్రతి గ్రామంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసేలా చూడాలని ఆయన కోరారు. శ్రీరంగాపూర్



సిసి కెమెరాలను ప్రారంభిస్తున్న ఎస్పీ

ఎస్సై రామకృష్ణ చొరవ ప్రత్యేక కృషితో పాటు గ్రామస్తులకు సీసీ కెమెరాల ఏర్పాటు పట్ల అవగాహన కల్పించి చైతన్యం చేయడం ద్వారా ప్రజలు ముందుకు రావడం అభినందనీయమని ఎస్పీ చెప్పారు.అనంతరం సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించి ఆర్థిక సహాయంచేసిన దాతలను జిల్లా ఎస్పీ శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కొత్తకోట సీఐరాంబాబు, శ్రీరంగా పూర్ ఎస్సై రామకృష్ణ, స్నేహ ఫౌండేషన్, రామేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్‌యాదవ్, సింగల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు,రైస్‌మిల్ ఓనర్స్ వెంకటేశ్వర్‌రెడ్డి,భాను ప్రకాష్ రెడ్డి,ప్రభాకర్, నారాయణ వివిధ పార్టీల నాయకులు శ్రీహరి రాజు, మహిరుద్దీన్,మాజీ ఎంపిటిసి ఎల్లస్వామి, రామేశ్వర్‌రెడ్డి, రాముడు, గంగాధర్, రాధాకృష్ణ, గ్రామప్రజలు, యువతపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

- గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు

**గద్వాల, మార్చి10 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ టి. శ్రీనివాసరావు బాధితుల నుండి 10 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా ఆయా పోలీస్ స్టేషన్‌లో ఎస్సైలకు సూచించారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని, ఏలాంటి ఆవేశాలకులోను కారాదని,చట్టాన్ని ఉల్లంఘించరాదని, అలాగే పోలీస్ స్టేషన్లకు, ప్రధాన కార్యాలయాలకు వెళ్లేవారు మధ్యవర్తులను తీసుకువెళ్లరాదని, బాధితులు మాత్రమే ధైర్యంగా వెళ్లి ఫిర్యాదు చేయాలని ఫిర్యాదుదారులకు ఎస్పీ తెలిపారు. పోలీసులు బాధితులు తీసుకువచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని ఒకవేళ పెండింగ్ ఉంటే అందుకు సంబంధించి సమాచారాన్ని ఫిర్యాదుదారులకు తెలియజేయాలని వీలైనంతవరకు ఫిర్యాదులను వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైనన్యాయం అందించి భరోసా,భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి.కావున ప్రజలు సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలనిఅత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో గద్వాల్, ఆలంపూర్, శాంతినగర్ సిఐలు టి.శ్రీను,రవి బాబు, టాటా బాబు పాల్గొన్నారు.



ప్రజావాణిలో ప్రజలతో మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాస్‌రావు, సిఐలు

## ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

- నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ

**నారాయణపేట టౌన్, మార్చి10 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 09 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సీఐ, సిఐ లకు సూచించారు. భూతగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని,ఏలాంటి ఆవేశాలకు లోనుకారాదని, చట్టాన్ని ఉల్లంఘించరాదని,అలాగే పోలీస్ స్టేషన్లకు, ప్రధాన కార్యాలయాలకు వెళ్లేవారు మధ్యవర్తులను తీసుకువెళ్లరాదని, బాధితులు మాత్రమే ధైర్యంగా వెళ్లి ఫిర్యాదు చేయాలని ఫిర్యాదుదారులకు ఎస్పీ తెలిపారు.పోలీసులు బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని ఒకవేళ పెండింగ్ ఉంటే అందుకు సంబంధించి సమాచారాన్ని ఫిర్యాదుదారులకు తెలియజేయాలని వీలైనంతవరకుఫిర్యాదులను వెంటనే చట్టప్రకారం పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజాసమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

### పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుంది : ఎస్పీ

**నారాయణపేట టౌన్,మార్చి10 ప్రభాతవార్త:** పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. ఎంఎన్ మద్దయ్య ఏఆర్ ఎస్సైగా జోగులాంబ గద్వాల జిల్లాలో విధులు నిర్వర్తిస్తూ ఆర్ఎస్సైగా పదోన్నతి పొంది బదిలీపై నారాయణపేట జిల్లాకు రావడం జరిగింది.సోమవారం ఉదయం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఎస్పీ ప్రధాన కార్యాలయంలో పూల మొక్క అందించి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఎస్పీ ప్రమోషన్ పొందిన మద్దయ్యకు రెండుస్టార్లను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో పదోన్నతి ఎంతో ఉత్సాహానిస్తుందని,దాంతోపాటు బాధ్యతను కూడా పెంచుతుందని తెలిపారు. విధి నిర్వహణలో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు మంచి సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్మ్‌డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ నరసింహ పాల్గొన్నారు.

## బండారి లక్ష్మణ్‌కు ఘన నివాళి

**మహబూబ్‌నగర్, మార్చి 10 ప్రభాతవార్త:** బీజేపీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్ తండ్రి బండారి లక్ష్మణ్ అకాల మరణం విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ అధికార ప్రతినిధి జితేందర్ రెడ్డి శాంతి కుమార్‌ను కలిసి పరామర్శించారు. సోమవారం పాలమూరు జిల్లా కేంద్రంలోని శాంతికుమార్ నివాసంలో బండారిలక్ష్మణ్ చిత్రపటం వద్ద పూల మాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ తొలి ఉద్యమ పోరాటం గుర్తు చేసుకుని ఆయన సేవలను కొనియాడారు.



లక్ష్మణ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జితేందర్‌రెడ్డి, చిత్రంలో శాంతి కుమార్

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలని వినతి

**వెల్దండ, మార్చి 10 ప్రభాతవార్త:** వెల్దండ మండలం చెదురుపల్లి గ్రామంలో మురికి నీటి సమస్య పరిష్కారానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలనికోరుతూ చెదురుపల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు పోలే అశోక్ సోమవారం ఎంపీడీఓ సత్యపాలరెడ్డి, డిటి కిరణ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు.పెరుగుతున్న జనా భాకుఅనుగుణంగా మౌళికవసతులు కల్పించాలనివినతిలో కోరారు.అధికారులు స్పందించి ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరారు. మురుగుకాలువల నిర్మాణం సక్రమంగా లేకపోవడంతో గ్రామంలో దోమలు ఎక్కువై గ్రామ ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## శతాబ్ది ఉత్సవాలకు సిద్ధం కావాలి

- జిల్లా కార్యదర్శి విజయ రాములు

**వనపర్తి రూరల్, మార్చి10, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో సిపిఐ శతాబ్ది ఉత్సవాలు మార్చి 23న జరగనున్నాయని పార్టీ క్యాడర్లు సిద్ధం కావాలని జిల్లా కార్యదర్శి విజయరాములు పిలుపునిచ్చారు. సోమవారం సిపిఐ కార్యాలయంలో కె. శ్రీరామ్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ 1925 డిసెంబర్ 25న కాన్పూర్లో ఆవిర్భవించిందని 2025 డిసెంబర్ 25 నాటికి వందేళ్లలోకి అడుగు పెట్టబోతుందని అన్నారు. 2026 డిసెంబర్ 25వరకు ఏడాది పాటు శతాబ్ది ఉత్సవాలను జరిపేందుకు నిర్ణయించిందన్నారు. అందులో భాగంగా మార్చి 23న వనపర్తి దాచాలక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో బహిరంగ సభ, అంతకుముందు పట్టణంలో ర్యాలీ జరుగుతుందని ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ పక్ష నేత కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి పాల్గొంటారన్నారు. గ్రామ, మండల జిల్లా స్థాయిలో సమావేశాలు నిర్వహించాలన్నారు.వందేళ్ళ పోరాట చరిత్రను పార్టీ కార్యకర్తలకు వివరించి సభకు తరలి వచ్చేందుకు సిద్ధం చేయాలన్నారు. స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కారానికి పోరాట కార్యక్రమం రూపొందించాలన్నారు. గతంతో పోలిస్తే సభ్యత్వం పెరిగిందన్నారు. ఎమ్మెల్సీ సీటుతో సిపిఐబలం బాధ్యత పెరిగింది.అసెంబ్లీ ఎన్నికల ఒప్పందంలో భాగంగా సిపిఐకి కాంగ్రెస్ ఎమ్మెల్సీ సీటును కేటాయించడంతో చట్టసభల్లో మనబలం బాధ్యత పెరిగిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం నుంచి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఒక్కరు ఎమ్మెల్యేగా గెలిచి తెలంగాణలో అన్ని వర్గాల ప్రజల గొంతును అసెంబ్లీలో వినిపిస్తూ సమర్థవంతమైన పాత్ర పోషిస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ సీటు కేటాయించడంకూనమనేనికి తోడు ఎమ్మెల్సీకూడా తోడైతే చట్టసభల్లో రెట్టింపుబలం పెరుగుతుందని, ప్రజాసమస్యలపై పోరాటానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఒప్పందం మేరకు సిపిఐకి ఒకఎమ్మెల్సీ సీటుకాంగ్రెస్ కేటాయించటం హర్షనీయమన్నారు.నెల్లికంటి సత్యంకు సిపిఐ జిల్లా కమిటీ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసింది. జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, శ్రీరామ్, జె.చంద్రయ్య, రమేష్, భాస్కర్, రాబర్ట్, మోష, అబ్రహం, నరసింహయ్య శెట్టి, శ్రీహరి, డంగు కుర్మయ్య, మశప్ప తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మోడలింగ్‌పై వర్క్ షాప్

**బిజినేపల్లి, మార్చి10 ప్రభాతవార్త:** పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్‌సైన్స్(ఎ) కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం విద్యార్థులకు మోడలింగ్‌పై వర్క్ షాప్ నిర్వహించారు.ఉమెన్స్ ఎంపవర్ మెంట్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు మోడలింగ్ హేయిర్ స్టైల్ పైవర్క్ షాప్‌నిర్వహించారు. ఇంగ్లీష్ విభాగంలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్న జాస్పర్ సుకీర్తి విద్యార్థినిలకు కేశాలంకరణ, బ్రైడల్ మేకప్ గురించి వివరిస్తూ వేసి చూపించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినిలు తమ ముఖ సౌందర్యం కోసం,కురుల సౌందర్యం కోసం ఏబ్యూటీ పార్లర్ కోసం వెతకాల్సిన అవసరం లేదని మన ఇంట్లోనే లభ్యమయ్యే వివిధ వనరులనుపయోగించిసౌందర్యం మెరుగు పరచుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.పి.రాములు,వైస్ ప్రిన్సిపాల్ ఉమెన్స్ఎంపవర్ మెంట్ కన్వీనర్ డా. పద్మజ, లైబ్రేరియన్ డా.వర్కాల శ్రీనివాసులు,అధ్యాపకబృందం డా.సుష్మ, నాగరాజు, శివ, డా.నాగలింగం, డా.రాధాకుమారి, డా. స్వప్న, వెంకటయ్య, ప్రవళిత, సీనియర్ అసిస్టెంట్ కవిత, రమేష్, యాదగిరి, మనోజ్ కుమార్,రమ్య,ప్రకాష్‌బాబు, మహేశ్వర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రానికి చేరిన పది ప్రశ్న పత్రాలు

-ఆయా పరీక్ష కేంద్రాల పరిధిలోని పోలీస్ స్టేషన్లకు తరలింపు



ప్రశ్న పత్రాలను తరలిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 10 ప్రభాతవార్త:** ఈ నెల మార్చి21 నుంచి నిర్వహించనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ప్రశ్నాపత్రాలు నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ స్ట్రాంగ్ రూమ్ నుంచి పోలీసు బందోబస్తు నడుమ ప్రత్యేక వాహనాల్లో జిల్లాలోని ఆయాపరీక్షా కేంద్రాలపరిధిలోని పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. సోమవారం ఉదయం సెటు2 పదవ తరగతి ప్రశ్నపత్రాల బెండల్స్‌ను డీఈఓ రమేష్‌కుమార్ పర్యవేక్షణలో విద్యాశాఖ అధికారులు జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఉన్న స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన పదో తరగతి ప్రశ్నపత్రాలను ప్రత్యేక వాహనాల్లో ప్రశ్నపత్రాల బండెల్స్‌ను పోలీసు బందోబస్తు మధ్య ఈప్రశ్న పత్రాలను 6 రూట్లలో నాగర్‌కర్నూల్ జిల్లాలోని 59 పరీక్ష కేంద్రాల పరిధిలో ఉన్న18 పోలీస్ స్టేషన్లకు పోలీసుల భద్రత ఏర్పాటు మధ్య తరలించి భద్రపరిచారు.ఈ సందర్భంగా డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ పదోతరగతి ప్రశ్నపత్రాల తరలింపు ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించడం జరిగిందన్నారు.ఈనెల 12వ తేదీన సెట్ 1 ప్రశ్న పత్రాలు జిల్లా కేంద్రానికి రానున్నట్లు డీఈఓ తెలిపారు. జిల్లా పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్‌రావు దగ్గరుండి ప్రశ్నాపత్రాల తరలింపును పర్యవేక్షించారు. మండల విద్యాధికారులు శంకర్‌నాయక్, బాలకిషన్, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రఘునందన్ శర్మ, శ్రీనివాస్ రెడ్డిలు సెక్షన్ క్లర్క్ సాయిచరణ్, పవన్, శ్రీకాంత్‌నాయక్, కార్యాలయ సిబ్బంది తదితరులు ప్రశ్నపత్రాల తరలింపు ప్రక్రియలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు అభినందనలు

సైక్లింగ్ పోటీల్లో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు

**మక్తల్, మార్చి10 ప్రభాతవార్త:** ఇటీవల రంగారెడ్డి జిల్లా కోయిడలో జరిగిన రాష్ట్ర స్థాయి మోంటెన్ సైక్లింగ్ పోటీల్లో నర్వ మండలం రాయికోడ్‌కు చెందిన టి.అనూష పాల్గొని అసమాన క్రీడాప్రతిభను ప్రదర్శించి మొదటి స్థానంలో నిలవడంతో పాటు బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నట్లు సైక్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు. జిల్లాకు చెందిన మొత్తం 37మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనగా,18ఏళ్ల లోపు జూనియర్ మహిళల విభాగంలో టి.అనూష బంగారు పతకం సాధించినట్లు తెలిపారు. ఈమె ఈ నెల 28నుంచి 31 వరకు హర్యానా రాష్ట్రంలోని పంచకులలో జరిగే జాతీయస్థాయి మౌంటెన్ సైక్లింగ్ పోటీల్లో పాల్గొంటుందన్నారు. అలాగే 16 ఏళ్ల లోపు విభాగంలో త్రివేణి 4వ స్థానం, పల్లవి 7వ స్థానం, రాఘవేందర్ 10వ స్థానం, శ్రీపాద 16వ స్థానం, 14ఏళ్ల లోపు విభాగంలో అంబికా 7వ స్థానం, సాక్షిత 8వ స్థానం, మల్లేశ్వరి 9వస్థానం, అఖిల 15వ స్థానం, జీ. రమేష్ 20వ స్థానం, రోహిత్ 28వ స్థానం, 18ఏళ్ల లోపు విభాగంలో మమత 4వ స్థానం, గాయత్రి 5వ స్థానం, ఎలైట్ పురుషుల విభాగంలో కె.పరుషరాములు 8వ స్థానం, రమేష్ కుమార్ 9వ స్థానం,మాస్ మౌంటెన్ సైక్లింగ్ పోటీల్లో పి శ్రావణి 7వస్థానం, గాయత్రి 5వ స్థానం, అనూష 8వ స్థానం, రామాంజనేయులు 6వస్థానం, రవిరాథోడ్15వ స్థానం, పవిత్ర 21వ స్థానంలో నిలవడంతో జ్ఞాపికలతో పాటు ప్రశంసా పత్రాలను అందించి ప్రత్యేకంగా అభినందించారు.

## చౌడేశ్వరి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**బిజినేపల్లి, మార్చి10 ప్రభాతవార్త:** మంగనూరు చౌడేశ్వరి ఉత్సవాల్లో ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.యాదవుల కులదైవమైన చౌడేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో ఈ ప్రాంతంపాడి పంటలు, సుఖ శాంతులతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు వివరించారు.శకటోత్సవంలో భాగంగా రైతుల ఎద్దుల బండ్లను ఎక్కి ఊరేగింపు ప్రారంభించారు. ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పొట్టేళ్ల బండి ఎమ్మెల్యే పరిశీలించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా యాదవులు పెద్ద సంఖ్యలో పాల్గొని చౌడేశ్వరి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.ఉత్సవాల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బైకని శ్రీనివాస్ యాదవ్, జిల్లా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగన మోని కిరణ్, ఎద్దుల బండ్ల ఊరేగింపులో పాల్గొని,అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాసయ్యయాదవ్, మల్లికార్జున్, తిరుపతయ్య, కృష్ణారెడ్డి ,బాబు,శ్రీను, శేఖర్‌రాములు, మాజీ కోఆప్షన్ సభ్యుడు జహంగీర్, గడ్డపార శివ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో రైతు మృతి

**మూసాపేట్, మార్చి10 ప్రభాతవార్త:** మండలంలోని మహమ్మద్ హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన కుర్వ పూల మహేష్ తండ్రి కుర్వమల్లయ్య (39)వ్యవసాయ కుటుంబం వ్యవసాయం మీద కుటుంబం నడవలేక గత 5 సంవత్సరాల క్రితం రూ.30 లక్షలు ఫైనాన్స్‌లో లోన్ తీసుకోని 2 హార్వెస్టర్స్ (వరి కోత మిషన్లు) తీసుకొన్నాడు.అవి సరిగా నడవకపోవడం, వారి గ్రామంలోనే భూమిని కౌలుకి తీసుకోని మొక్కజొన్న, పల్లి, వరి చేను వేయగా పంట పూర్తిగా నష్టం రావడంతో వ్యవసాయం కోసం చేసిన అప్పులు ఎలా కట్టాలని ప్రతి రోజూ బాధపడుతూ ఉండేవాడని ఆదివారం రోజు ఉదయం దాదాపు 10 గంటల సమయంలో ఇంట్లోనే ఉన్న పురుగుల మందు తాగుతుండగా, తల్లి నారమ్మ చూసి చికిత్స నిమ్మిత్తం మహబూబూనగర్ ఆసుపత్రికి తరలించగా,అక్కడి డాక్టర్‌సలహా మేరకు హైదరాబాద్‌కి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయాడని మృతుని తల్లిని విచారించగా మృతుడికి భార్య, ఇద్దరు మగ పిల్లలు, ఒక ఆడపిల్ల ఉందని అన్నారు. మృతుడి తల్లి నారమ్మ ఫిర్యాదు మేరకు మూసాపేట స్టేషన్ ఎస్ఐ వేణు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సాగునీటి సరళని పరిశీలించిన తహసీల్దార్

**చిన్న చింతకుంట, మార్చి 10 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేసవిలో వరి పంటకు సరిపడా సాగునీరు అందించాలన్న సదుద్దేశంతో రాష్ట్ర మంత్రి, జిల్లా ఎమ్మెల్యేలతో స్థానిక ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఇటీవల కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి జూరాలకు సాగునీరు విడుదల చేయించారు. దీంతో కోయిల్‌సాగర్ కుడికాలువ కింద వరి పంట సాగుకై సాగు నీటిని విడుదల చేశారు. ఈ వేసవికాలంలో ఒక్క ఎకరా వరి పంట కూడా ఎండిపోకుండా చూడాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం మండల తహసిల్దార్ ఎల్లన్న కోయిల్ సాగర్ కుడి కాలువ కింద సాగు చేసిన వరి పంటలను పరిశీలించారు. కుడి కాలువలోని నీటిని ఆయన పరిశీలించారు. ప్రతి 15రోజులకు ఒకమారు కుడి కాలువ ద్వారావరి పంటకు నీటిని విడుదల చేస్తున్నారని ఇప్పటికి నాలుగువిడతలుగా నీటినివిడుదల చేసినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ఎక్కడ కూడా వరి పంట ఎండిపోలేదన్నారు. సమృద్ధిగా సాగునీరువరిపంటకు అందుతున్నాయని ఆయన తెలిపారు. ఎప్పటికప్పుడు కుడి కాలువ ద్వారా సాగినీటిని ఇరిగేషన్ ఏఈ, వ్యవసాయ అధికారితో కలిసి పరిశీలిస్తున్నామని తెలిపారు.